# వేట

ఈ ఆధునిక యుగంలో అన్ని పదాలూ వాటి అసలు అర్థాన్ని కోల్పోయినట్టే, వేట అనే పదం కూడా దాని సహజ గంభీరభావాన్ని వారవిడుచుకొంది. రాజులు, రారాజుల స్థాయి నుండి సామాన్య మానవుని నిత్య నైమిత్తిక కార్యకలాపాల పరిధిలో బందీలా చిక్కుపడిపోయింది. ఈ నాడు కూటికీ, గూటికీ, నీడకు, నీటికి, చివరకు వధువుకు, వరుడికి ఒకటనేమిటి? అన్నిటికీ వేట. ప్రాణం విసిగి వేసారి పోయేంత వరకూ వేట ... వేట ... వేట.

శాఖోపశాఖలుగా విస్తరించిన ఒకానొక కార్యాలయానికి సంబంధించిన ఓ బ్రాంచి ఆఫీసు అది. పచ్చని చెట్టు, పక్షుల సామ్యంలాగానే ఈ ఆఫీసులోనూ కిటకిటలాడిపోయేట్లుగా ఉద్యోగులున్నారు. 'అన్నిచోట్లా ఉన్నట్లుగానే ఈ ఆఫీసునూ కంట్రోల్ చేసే పెద్ద, చిన్న అధికారులు ఇద్దరున్నారు. ఒకరు మానేజర్ రంగనాథం. రెండోవారు అసిస్టెంట్ మానేజరు పరంధామయ్య. దూళ్ళు, రోకలి బండలు, గదమాయింపులు, సంజాయిషీలు—ఈ సరంజామా



పి. వి. రమణ


అన్నీ వీరి చేతుల్లోనూ పన్నాల్లాగా చిక్కుకొనే ఉన్నాయి. అందువల్లనే ఈ ఇద్దరూ పడి గట్టుకు కొట్టుకుపోయే విజాయితీ పరులనీ, ముక్కుకు సూటిగా పోయే నిరాపేక్షాపరులనీ అందనా వేసుకొంటే ఆ తరవాత మనమే నాయిక కొరుక్కోవాలి. అప్పుడప్పుడు వీళ్ళ ఆలోచనలు క్రూరమృగాలుగా రూపమెత్తి ఎదుటి ఉద్యోగులను మింగివేయటానికే ఉబలాట పడుతుంటాయి. ఇంకొకప్పుడు గుంటనక్క రూపాలు ధరించి సబార్డినేట్ల తప్పులు కైలక్కా లాడించా లని పొంచి పొంచి చూస్తుంటాయి. ఈ అధికారులు ఇద్దరికీ ప్రత్యేకంగా గదు లున్నాయి. ఉద్యోగుల దృష్టిలో అవి యమకూపాలు. ఆ మృగరాజు విశ్రాంతి తీసుకొనే ఓకర గుహలు. పనిబడిగానీ, పిలుపొచ్చిగానీ ఆ గదుల్లోకి అడుగు పెట్టటమున్నా, పెట్టి తిరిగి రావట మన్నా జరిగితే పునర్జన్మ కాదుగానీ, ఆనాటికి తమ ఉద్యోగాలకు ఉపద్రవ మేదీ రానట్లుగానే లెక్కవేసుకుంటారు ఉద్యోగులు.

ఇప్పట్నుండీ ఆ ఆఫీసులో ఒక పెద్ద కలకలం బయలుదేరింది. ఆ సంచలనానికి కారణం సంపూర్ణంగా కాకపోయినా సగం సగం పసిగట్టారు అందరి ఉద్యోగులు. ఆ ఆఫీసు ఉద్యోగులకు కొమర కొత్తగా వచ్చి చేరిన తిరుమల రావు అవివాహితుడు. అందగాడు. సైగ ఫస్ట్ క్లాస్ పాస్డ్ గ్రాడ్యుయేట్. ధనం పుష్కలంగా నిరసిస్తే సత్తా గల నిత్య రోగగ్రస్తుడు సేవ చేస్తుంటూ వస్తే డాక్టరు కెంత సంబరంగా, సంతృప్తిగా ఉంటుందో తిరుమలరావు రాక పెద్ద చిన్న అధికారులు ఇద్దరికీ అంత వేడుక గానూ ఉంది. అంతకుమించిన ఆరాటం గానూ ఉంది. దీనికి కారణమేమిటో ఈపాటికే నా ప్రియమైన పాఠకులు ఊహించే ఉండాలి మరి.


> **పాపం**
>
> ఏ పాపము చేయనివానికి కోపం ఉండదు. ఆగ్రహం వచ్చిందంటే మనము పాపం చేస్తున్నాడనే అర్థం. మనం పాపంపై ఆగ్రహించడం మేలు.
>
> — ...

తిరుమల రావు తప్పులు చేసే సంజాయిషీ కోడు. ఆఫీసు దాకపోకలకు నియమ నిబంధన లేవు. ఎప్పుడైనా రావచ్చు. పోవచ్చు. గడియారంతో పని లేదు. అసలు అధికారుల గమనింపులే లేవు. ఈ అవకాశాన్ని, శ్రుతిమించిన ఈ ఆదరణను అందుకోలేని ఉపాయకుడు, ధనికుడు తిరుమలరావు. ఈ యుగంలో ఉద్యోగిగా ఉండదగ్గవాడు కాడు. ఆఫీసు వేళకు అరగంట నిమిషం ముందే వచ్చి సీట్లో కూర్చుంటాడు. అందరూ వెళ్ళిన తరవాతే ఆఫీసును విడుస్తాడు. ఈ సిన్సియారిటీ వేరే ఏ ఉద్యోగిలోనైనా పెద్ద చిన్న అధికారులు ... సంతోషపడరగానే ఉండేవారేమో, తిరుమల రావు విషయంలో మాత్రం ... ఇతరత్రా చేసే వాళ్ళంటూ ... తిరుమలరావు రెండు కీలకం, ... అని ఆ ఇద్దరు అధికారులూ ... రాసేశారు.

భోజనానికి, పిచ్చాపాటీ కబుర్లకు, సాయంత్రం షికార్లకు ఆ ఇద్దరధికారుల నుండి పోటాపోటీగా ఆహ్వానాలు తిరుమలరావు కందుతూనే ఉన్నాయి. ఎవరు పిలిచారో, ఎవరు పోనాడరో, ఎవరి ఆగ్రహం వస్తుందో, ఎవరు తన ఉద్యోగాన్ని కొరుకు పెడతారో అన్న బెంగతో తనుకుడి పోయేవాడు ఒకటికి గుండె తిరుమలరావు. చలిజ్వరం వచ్చినట్లుగా వణికిపోయేవాడు. సాయంత్రం భోజనానికి రమ్మనమని పెద్ద, చిన్న అధికారుల నుండి ఒకే సమయంలో కబురందుతోన్న ఒకానొక సంకట స్థితిలో చిక్కుకొని ఏ అధికారి ఇంటికి వెళ్ళాలో విషయం ... తిరుమలరావు. "నే నిప్పటికి మానేజర్ గారి ఇంటికి వెళ్ళా. రేపు మాత్రం తప్పనిసరిగా మా ఇంటికి రావాలి" అంటూ అక్షరం, ఆహ్వానం రెండింటి స్వరంలో సమంగా పోషించి



# ఫోటో జర్నలిజం



"మనం ఒక ఫోటో చూసినప్పుడు అది మనలో ఎటువంటి భావసంచలనం కలిగిస్తుంది అనే దానిని బట్టి ఆ బొమ్మ విలువ ఉంటుంది" అని అంటుంది ఫోటోగ్రఫీ విద్యార్థిని కేతీ ఆండ్రీసెవిక్.

ఈ అమ్మాయి మిజూరీ విశ్వవిద్యాలయంలో ఫోటో జర్నలిజం కోర్సు చదువుతున్నది. ఆ కోర్సు చదివేవారు తమ శిక్షణలో భాగంగా ఆరు నెలల పాటు విద్యార్థి పత్రికకు స్టాఫ్ ఫోటోగ్రాఫర్లుగా పనిచేయాలి. ఇలా పత్రికలో వాస్తవ శిక్షణ పొందటం వల్ల మంచి క్రమశిక్షణ, అనుభవం లభిస్తుంది. ఈ విద్యార్థులు ఫోటోగ్రఫీలో సొంత శైలిని రూపొందించుకుంటారు.

ఫోటోగ్రఫీ సంఘ సంస్కరణకు, సంఘోద్ధరణకు వినియోగించాలన్న ధ్యేయంతో కేతీ ఈ కళను అభ్యసిస్తున్నది.

ఈమె కాలేజీలో చాలా ఉద్యమాలలో పాల్గొన్నది. కాలేజీలో నేర్చుకునేది ఏమీ లేదని అనుకున్నది. యూరప్పు దేశాలకు వెళ్ళి నానా రకాల ఉద్యోగాలు చేసింది. 1960 లలో వాషింగ్టన్‌లో ఆమె ఫ్రెండ్ ఒకరు తీసిన ఫోటోలు చూసినప్పుడు ఆమెకూ ఫోటోగ్రాఫర్ కావాలన్న కోరిక కలిగింది.

"ఒక సమస్యను చిత్రీకరించి ప్రజల వైఖరులలో మార్పులు తేగలగడం నా లక్ష్యం" అంటుంది కేతీ ఆండ్రీసెవిక్.

చెప్పాడు అసిస్టెంట్ మానేజర్ పరంధామయ్య.

ఇది ఇట్లా ఉండగా తన ఇంటి సమీపంలోనే ఒక గది చూపించి అందులోనే ఉండమన్నాడు తిరుమలరావును పరంధామయ్య. తన క్వార్టర్స్‌లోనే అన్ని హంగులూ అమరి ఉన్న గది చూపించి తిరుమలరావును అందులో ఉండమన్నాడు రంగనాథం. తిరుమలరావు మరోసారి విస్మయపడిపోయాడు. ఉన్నపళంగా తనని ఇంతగా అభిమానించి, ఆదరించే పెద్దా, చిన్నా అధికారుల మనస్సుల్లోని అసలు మర్మం పసిగట్టిన తిరుమలరావు తనకింకా పెళ్ళికానందుకు, 'టు లెట్' లేదా 'ఫర్ సేల్' బోర్డు ఇంకా తన వీపున ఉన్నందుకు తనని తానే చీదరించుకొన్నాడు. ఇందుకు బాధ్యులైన తన పెద్దవాళ్ళను కూడా ఆడిపోసుకొన్నాడు.

అరనిమిషం ఆలస్యమైతే కంద గడ్డల్లా ముఖాలు చేసుకొని, కసిరికొట్టే రంగనాథం, పరంధామయ్యలు తిరుమలరావు యెడ చూపెట్టే అకారణ ఔదార్యానికి తతిమ్మా ఉద్యోగులు విస్తుపోయారు. చెవులు కొరుక్కున్నారు. నిరంతరం ఇదే చర్చనీయాంశంగా చేసుకొన్నారు. తిరుమలరావు విషయంలో ఈ అధికారులు ఇద్దరి మరీ మెత్తని ప్రవర్తన, పులి మల్లెపూవును చేత ధరించి వాసన చూసి తన్మయత్వం పొందినట్లుగా అనిపించేది తోటి ఉద్యోగులకు. వీళ్ళకూ ఈ అధికారుల అసలు వ్యూహం అవగాహన కొచ్చేసరికి తిరుమలరావుమీద పెద్ద పెట్టున ద్వేషం ప్రకోపించింది. అసంతృప్తి, ఆవేదనలతో భుగభుగలాడిపోయారు. తమకు లోగడే వివాహమైనందుకు, ఈ మహావకాశాన్ని జారవిడుచుకున్నందుకు తల్లడిల్లిపోయారు. ఇంటికి వెళ్ళి ఆ బాధా ఈ బాధా అర్ధాంగుల మీద కుమ్మరించేవాళ్ళు. ఆ అర్ధాంగుల అసంతృప్తి పసిపిల్లల వీపుల మీద ప్రతిఫలించేది.

భోజనానికొచ్చిన తిరుమలరావుతో అల్లుడు వరసే కల్పాడు పరంధామయ్య. సంబోధన కూడా ఆ తోవలోనే. పదార్థాలన్నీ కొసరి కొసరి అమ్మాయి చేతే వడ్డింపజేశాడు. ఏ నాడూ సినిమా ముఖం చూడటంగాని, ఇంటిల్లిపాదికీ ఆ అదృష్టం కల్పించటంగాని చేయని పరంధామయ్య తిరుమలరావుతో సహా సకుటుంబ సినిమా కార్యక్రమం వేశాడు.

ఇక పెద్ద అధికారి రంగనాథం తన కారులోనే తిరుమలరావును షికారుకు తీసుకువెళుతూ, "ఇదిగో తిరుమల్రావ్" అన్నాడు.

"ఎస్, సర్!"

"నీది ఎమ్. ఎ. లో ఎకనామిక్స్ కదూ?"

"అవును, సర్!"

"ఎకనామిక్స్‌కు మంచి ప్రాస్పెక్ట్స్ ఉన్నాయి దేశంలో. ఏమంటావ్?"

మీతో ఏమన్నా చిక్కే అందామనుకొని, "అట్లాగే విన్నాను, సార్" అన్నాడు తిరుమలరావు.

"ఐ. ఎ. ఎస్. కు కూర్చో. ఆ పుస్తకాలూ అవీ తెప్పిస్తా. నీకూ భవిష్యత్తులో ఢోకా ఉండదు. ఇక్కడ పని చేస్తూనే ఐ. ఎ. ఎస్. అయినావంటే మన ఆఫీసుకే ఎంతో డిగ్నిటీ."

ఆఫీసుకు కాదు డిగ్నిటీ. అది తిరుమలరావు కాబోయే మామగారగు తనకేనని రంగనాథం లోలోపల తొలిచే పురుగు.

ఒకానొక రోజున అటు రంగనాథానికీ, ఇటు పరంధామయ్యకూ మతులు మొద్దుబారిపోయేంత మలుపు తిరిగింది కథ. ఈ పెద్దా, చిన్నా అధికారుల ఆశలూ, అభిలాషలూ తిరుమలరావు విషయంలో కార్యరూపం దాల్చకముందే, అతన్ని ఆపట్టుకొని అల్లుడుగా అలంకరించుకోవాలనే 'వేట' పరిసమాప్తం గాకముందే, ఫలితానికి రాకముందే, కలల ఫలితం కంటి చూపుకి అందక ముందే నిరాశా నిట్టూర్పులతో కొట్టుకొనిపోయేంత విపత్తు ఎదురైంది రంగనాథం, పరంధామయ్యలకు.

ఉన్నట్లుండి తిరుమలరావుకు మరో పెద్ద పట్టణంలో ఉండే హెడ్డాఫీసుకు ట్రాన్స్‌ఫరైంది. వెంటనే వచ్చి జాయినవమని ఆ హెడ్ ఆఫీసు జనరల్ మానేజర్ నుండి టెలిగ్రాం కూడా వచ్చింది.

సెలవు తీసుకుని తిరుమలరావు హెడ్ ఆఫీసుకు తరలిపోతుంటే నోట మాటరాక నిశ్చేష్టులై నిలబడిపోయారు రంగనాథం, పరంధామయ్యలు. చేతికందిన పెన్నిధి జారిపోతున్నట్లు, గుండెల మీద కుంపటిని చల్లార్చే సాధనమేదో తమ నుండి దూరంగా తరలిపోతున్నట్లు తలపోసి గొల్లుమన్నారు ఇద్దరు అధికారులు.

హెడ్ ఆఫీసుతోపాటు, అన్ని బ్రాంచి ఆఫీసులనూ కంట్రోల్ చేసే జనరల్ మానేజర్ గారికి కూడా ఒక అందమైన అమ్మాయి ఉందని, ఆ అమ్మాయికూడా పెండ్లి ఈడు కెదిగి వచ్చిందని, అందుకోసం జనరల్ మానేజర్ కూడా 'వరుని వేట'లో తల మునకలా నిమగ్నమై ఉన్నాడనీ ఇత్యాది విషయాలన్నీ అటు బ్రాంచి పెద్దా, చిన్నా అధికారులకూ, ఇటు తిరుమలరావుకూ తెలియకపోవటం వాళ్ళ తప్పుకాదు గదా?

మొత్తానికి తిరుమలరావు ఆ బ్రాంచి ఆఫీసునుండి దూరంగా పోతున్నందుకు ఎక్కువగా సంతోషించింది, ఊపిరి పీల్చుకో గలిగింది ఆ బ్రాంచి ఉద్యోగులే. ఈ చిన్న విషయాన్ని కూడా ప్రత్యేకించి చెప్ప నవసరం లేదు గదా? ★